క్లుప్తంగా

ధాన్యం కుంభకోణంపై విచారణ జరపాలి

తిరుమలగిరి : మండల కేంద్రంలో ధాన్యం కుంభకోణంపై విచారణ జరపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లెంల యాదగిరి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుమలగిరి మండలంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొద్దిమంది వ్యవసాయ భూమి లేని వ్యక్తులు, రాజకీయ నాయకులు రైతుల అవతారమెత్తి అమ్మకాలు జరిపారని ఆరోపించారు. కొనుగోళ్లపై పూర్తి విచారణ జరిపించి ప్రజా ధనాన్ని రికవరీ చేయాలని కోరారు. ఆయన వెంట ఎండీ.ఎక్బాల్, కనుక అశోక్, కొమురెల్లి, సత్తయ్య, సైదులు, యాదగిరి, శ్రీకాంత్, వెంకన్న, అంజయ్య, సహీదా, గట్టమ్మ పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తప్పనిసరి


మాట్లాడుతున్న కమిషనర్ రామానుజులరెడ్డి

సూర్యాపేట : గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు తప్పనిసరిగా ముందస్తు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి సోమవారం సిబ్బందికి సూచించారు. పట్టణంలో నీటి సరఫరా నిర్వహణ, సమస్యలపై మున్సిపల్ ఇంజినీరింగ్, వాటర్ సప్లయ్ లైన్‌మెన్లు, సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వేసవికాలం సమీపిస్తున్నందున పట్టణంలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

మండల కోఆర్డినేటర్‌గా వెంకట్

అర్వపల్లి : హోప్ స్వచ్ఛంద సేవాసమితి జాజిరెడ్డిగూడెం మండల కోఆర్డినేటర్‌గా దడిపల్లి వెంకట్ నియమితులయ్యారు. ఈ మేరకు సామాజిక, సాహితీ సంస్థల ఫౌండర్, హోప్ స్వచ్ఛంద సేవాసమితి చైర్మన్ దైద వెంకన్న సోమవారం అర్వపల్లిలో వెంకట్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్సాయపల్లి ఉపసర్పంచ్ పంది ధనుంజయ్, బూర్గుల భాస్కర్, న్యాయవాది ఆర్. పూల్‌సింగ్‌నాయక్, దేశోజు శివప్రసాద్, శివకుమార్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి

నూతనకల్ : బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం వెంకెపల్లిలో నిర్వహించిన ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిందని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కుటుంబ సంరక్షణ కోసమే పని చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సైరెడ్డి వీరారెడ్డి, పాల్వాయి వెంకటమల్లు, కాసోజు వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీశైలం, కిరణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు దగ్ధం


మద్దిరాలలో దగ్ధమైన మొక్కలు

మద్దిరాల : గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మొక్కలు దగ్ధమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని వన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, రైతు వేదికలలోని మొక్కలకు నిప్పు అంటించడంతో కాలిపోయినట్లు తెలిపారు. దుండగులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సమ్మెను జయప్రదం చేయాలి

పెన్‌పహాడ్ : వచ్చే నెల 1, 2, 3 తేదీల్లో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలపై మూడు రోజుల పాటు నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఐసీడీఎస్ కేంద్రాల్లో సోమవారం కరపత్రాల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ దుర్గాదేవి, ఊర్మిళ, విజయ, సరిత, ప్రజా సంఘాల నాయకుడు గుంజా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ట్రై సైకిల్ అందజేత

తిరుమలగిరి : తాటిపాముల గ్రామానికి చెందిన ఎర్ర ముత్తయ్యకు వైఎస్సార్‌టీపీ నాయకుడు ఏపూరి సోమన్న తన సొంత ఖర్చులతో సోమవారం ట్రై సైకిల్‌ను అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్.పరమేష్, ఎర్ర అనుదీప్‌కుమార్, దీలీప్ నాయుడు, శ్రీను పాల్గొన్నారు.


ట్రై సైకిల్ అందజేస్తున్న ఏపూరి సోమన్న

అన్ని మతాలకు సమ ప్రాధాన్యం


సూర్యాపేట రూరల్ : రామచంద్రాపురంలోని కంఠమహేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, తదితరులు


సూర్యాపేట టౌన్ : బైబిల్ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

సూర్యాపేట రూరల్ : సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాల వారికి సమ ప్రాధాన్యం కల్పిస్తోందని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ, కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. బొడ్రాయి పండుగ సందర్భంగా రామద్రాపురం గ్రామస్తుల శుభాకాంక్షలు తెలిపారు. కంఠ మహేశ్వరుడి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్, ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస నాయుడు, మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాలి కవిత, అనంత రెడ్డి, భూపతి అంజయ్య, కుంభం శ్రీరాములు, అనంతుల సురేష్, మండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతుల ఎల్లయ్య, తండా వెంకటయ్య, గుండగాని అంజయ్య, మునగాని చిన్న వెంకన్న, గుడిసె అంజయ్య, చింతల అంజయ్య, జలగం సత్తయ్య, చౌగోని మల్సూర్, బత్తిని యాదగిరి, గుండగాని నాగభూషణం, లింగయ్య గౌడ్ పాల్గొన్నారు.

ఏసు బోధనలు అందించాలి

సూర్యాపేటటౌన్ : బైబిల్ కళాశాల ద్వారా ఏసు బోధనలను ప్రజలకు అందించాలని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సీతారాంపురంలో బైబిల్ విజ్ఞాన కళాశాల భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బైబిల్ కళాశాల నుంచి మంచి సమాజ సేవకులను అందించాలని, ఆ విధంగా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బైబిల్ ఓపెన్ యూనివర్సస్ ఇండియా ఇంటర్నేషనల్ జాయింట్ డైరెక్టర్ ఎల్.ప్రసన్నబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, కళాశాల యాజమాన్యం వనిల్‌కుమార్, శ్రీలతాదేవి, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఫణిగిరి బ్రహ్మోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

నాగారం : నాగారం మండలం ఫణిగిరి గ్రామంలో మార్చి 3 నుంచి 14వ తేదీ వరకు జరిగే సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను సోమవారం సూర్యాపేటలోని కలెక్టరేట్‌లో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావ్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, ఆలయ చైర్మన్ ఆవుల సతీష్, వైస్‌చైర్మన్ మామిడి మల్లయ్య, ముదిరెడ్డి శేఖర్‌రెడ్డి, కల్లెటపల్లి శ్రీనివాస్, జంపాల రాజు, మల్లయ్య, బాబు, తీగుళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

సద్దుల చెరువు వద్ద మంత్రి సందడి

సూర్యాపేట : సూర్యాపేట పట్టణానికి మణిహారంగా ఉన్న సద్దుల చెరువు ట్యాంక్ బండ్ వద్ద రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం సందడి చేశారు. నల్లగొండ నుంచి సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయానికి వెళ్తున్న మంత్రి సడన్‌గా ట్యాంక్ బండ్ వద్ద కాన్వాయ్‌ను ఆపి సరదాగా కాసేపు ట్యాంక్ బండ్‌పై సేద తీరారు. అక్కడ ఉన్న వారిని పలకరించారు. మంత్రి వెంట జెడ్పీటీసీ జీడి భిక్షం, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం, చివ్వెంల వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నేతలు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి, మట్టరాజు యాదవ్, గుండపునేని కిరణ్, గాలి సందీప్ నాయుడు, రఫీ తదితరులు ఉన్నారు.


నాగారం : సూర్యాపేటలో బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మంత్రి, కలెక్టర్

గట్టికల్‌లో మంత్రి జగదీశ్‌రెడ్డి పర్యటన

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని గట్టికల్ గ్రామంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నూతన వధూవరులు మద్ది శ్రవణ్ కుమార్, ఘాన్సీరాణిలను ఆశీర్వదించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పార్టీ సీనియర్ నాయకుడు గిలకత్తుల వెంకటయ్యను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గోరెంట్ల ముత్తయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు తూడి నర్సింహారావు, బత్తుల రాజేంద్రప్రసాద్, కొణతం సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ బచ్చలకూరి సాలమ్మ, భిక్షం, మద్ది విజయ్, మద్ది శ్రీనివాస్, గుండు లింగయ్య, రంగు వెంకన్న, రంగు పూలమ్మ, గుండగాని ఉప్పలయ్య, గౌని బుచ్చిరాములు, తదితరులు ఉన్నారు.

పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

సూర్యాపేట : పట్టణాభివృద్ధికి ప్రజలు తమ తోడ్పాటు అందించాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. పట్టణంలోని తేజ టాకీస్ సమీపంలోని బ్రిడ్జి వెడల్పును పెంచుటకు అదనపు కలెక్టర్, లోకల్ బాడీస్‌తో కలసి సోమవారం మధ్యాహ్నం ఆయన ఆ బ్రిడ్జిని పరిశీలించారు. ప్రజలు కొత్త రోడ్లను, డ్రెయినేజీలను నిర్మించేటప్పుడు పూర్తి సహకారం అందించాలని, నిర్మాణాలకు అడ్డు రాకూడదని అన్నారు. అనంతరం అండర్ పాస్ బ్రిడ్జిల సుందరీకరణ కోసం ఖమ్మం క్రాస్ రోడ్, అంబేద్కర్ బొమ్మ వద్ద గల అండర్ పాస్‌లను పరిశీలించారు. సుందరీకరణ పనులు చేపట్టాలని సీఎంఆర్ సంస్థకు చెందిన అధికారులు శ్రీధర్ రెడ్డి, శ్రీకాంత్‌లకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, డీఆర్ఓ రాజేంద్రకుమార్, మున్సిపల్ డీఈ డి.ప్రసాద్, తహసీల్దార్ వెంకన్న, డీఎస్పీ నాగభూషణం సిబ్బంది పాల్గొన్నారు.


బ్రిడ్జిని పరిశీలిస్తున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావు

ఎంపీడీఓ మృతికి సంతాపం

దురాజ్‌పల్లి : మోతె ఎంపీడీఓ శంకర్ రెడ్డి ఆకస్మిక మృతి పట్ల కలెక్టర్ ఎస్. వెంకట్రావు, అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత కేశవ్, ఎస్.మోహన్‌రావుల తో పాటు అధికారులు సంతాపం తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు.


సంతాపం తెలుపుతున్న అధికారులు

కంటి వెలుగు శిబిరం ప్రారంభం


అర్వపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుక, చైర్మన్ సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి కోరారు. సోమవారం కొమ్మాలలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగదెరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కునాయక్, ఉపసర్పంచ్ కుంట్ల రేణుక, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్ఓ చరణ్, దేవాలయ మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, గంగదెరి శ్రీను, సైదులు, డాక్టర్ లక్ష్మయ్య, వైద్య సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. సోమవారం హనుమతండాలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ శంకర్ నాయక్, మండల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, క్యాంపు మెడికల్ అధికారి డాక్టర్ కుసుమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రైస్‌మిల్లు ఎదుట హమాలీల ధర్నా

చివ్వెంల : తమకు న్యాయం చేయాలని కోరుతూ మండల పరిధిలోని బీబీగూడెం గ్రామ శివారులో శివదుర్గ రైస్ మిల్లు ఎదుట హమాలీ కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆరేళ్లుగా రైస్ మిల్లులో హమాలీలుగా పనిచేస్తున్న తమను వద్దని బీహార్ నుంచి వలస కూలీలను తీసుకోవడం సమంజసం కాదన్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అక్కలదేవిగూడెం, మున్యానాయక్‌తండా, సూర్యానాయక్ తండాల నుంచి 31 మంది కూలీలు ప్రతిరోజూ వచ్చి మిల్లులో పనిచేస్తున్నారని తెలిపారు. యాజమాన్యం తీసుకుంటున్న నిర్ణయం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు హమాలీలు పాల్గొన్నారు.


రైస్ మిల్లు ఎదుట ధర్నా చేస్తున్న హమాలీలు

ప్రీతి మృతికి కారకులను శిక్షించాలి

సూర్యాపేటటౌన్ : వరంగల్ కాకతీయ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ ధరావత్ ప్రీతి మృతికి కారకులను శిక్షించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) ఉపాధ్యక్షుడు సీహెచ్.రాములు డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, వెంకటయ్య, సయ్యద్, వీరారెడ్డి, వెంకన్న, పాపిరెడ్డి, రమేష్, ఆడం, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎల్‌హెచ్‌పీఎస్, డీటీఎఫ్, ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రీతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రేపాక లింగయ్య, మోతీలాల్‌నాయక్, రవికుమార్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.


సూర్యాపేట టౌన్ : కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

సూర్యాపేటటౌన్ : వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రీతి మృతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి నామాల ఎర్ర అఖిల్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూక్య రాంజీ, మౌనిక, రాణి, రాధిక, సౌందర్య, మానస, ప్రతిభ, రాజేశ్వరి, రాజు, ప్రీతి, నరేష్, మహేష్, బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : కాకతీయ మెడికల్ కళాశాల విద్యార్థిని ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని తిరుమలగిరిలో సోమవారం రాత్రి స్థానికులు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, బిచ్చునాయక్, కిష్టునాయక్, లక్ష్మయ్య, శ్రీను నాయక్, మహేష్, గఫర్, అశోక్‌రెడ్డి, సోమయ్య ,శ్రీనివాస్‌గౌడ్, నాని, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి

నాగారం : వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాల పీజీ వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు కడియం శ్యామ్‌ప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆయనతో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల నరేష్, కొమ్ము యాకస్వామి, రాజు తదితరులు ఉన్నారు.

పెన్‌పహాడ్ : కాకతీయ మెడికల్ కాలేజ్ పీజీ వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతికి కారకుడైన మహ్మద్ సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు ధరావత్ వస్రాం నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

అర్వపల్లి : వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలకు చెందిన మెడికో ప్రీతి ఆత్మహత్యకు కారకుడైన సీనియర్ మెడికో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని ఆలిండియా ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రమావత్ పూల్‌సింగ్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. దిశ కేసులో జరిగినట్లుగానే సత్వర న్యాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ భూతాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రీతి కుటుంబానికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, పూర్తి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రశేఖర్ ఆజాద్‌కు నివాళి


దురాజ్‌పల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు


ఆత్మకూర్ (ఎస్) : తుమ్మల పెన్‌పహాడ్‌లో..

దురాజ్‌పల్లి : భారత స్వాతంత్రోద్యమ విప్లవ యువ కిశోరం చంద్రశేఖర్ ఆజాద్ ఆశయాల సాధనకు కృషి చేయాలని ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆజాద్ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పద్మ, రమేష్, రవి, రాము పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : చంద్రశేఖర్ ఆజాద్ స్ఫూర్తితో యువతరం ఉద్యమించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. 25 ఏళ్ల జీవితకాలంలో దేశ స్వాతంత్ర్యం కోసం తీవ్రంగా పోరాడిన విప్లవకారుడు ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు భువనగిరి గిరిబాబు, మండల కార్యదర్శి కలంచెర్ల శ్రీను, పోతురాజు ప్రతాప్, చింతపల్లి మల్లయ్య, నల్లగొండ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే ప్రజావాణి

నాగారం : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులతో కలిసి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గాలి శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, ఏఓ గణేష్, ఎస్సారెస్పీ డీఈఈ పిచ్చయ్య, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : గ్రీవెన్స్ డేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, పీఆర్ ఏఈ నవకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఐబీ ఏఈ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.


నాగారంలో ప్రజావాణికి హాజరైన అధికారులు

విద్యార్థులు సైన్స్‌లో నైపుణ్యం పెంచుకోవాలి

సూర్యాపేట రూరల్ : విద్యార్థులు సైన్స్‌లో నైపుణ్యం పెంచుకోవాలని ఇమాంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బి.శంకర్‌నాయక్ అన్నారు. జన్య ఫౌండేషన్ – సువెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైన్స్, గణితం అంశాలపై ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో ముగ్గుల రూపంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

పెన్షనర్లకు అవగాహన

సూర్యాపేటటౌన్ : ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లకు, ఉద్యోగులకు నిధి ఆప్కే నికత్ -2.0పై సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఎం.పెద్దిరెడ్డి, జిల్లా నోడల్ అధికారి టి.సందీప్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించిన విధానాలు, పథకాలు, హైయర్ పెన్షన్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీనియర్ సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్ రమావత్ నాగు, కళాశాల ప్రిన్సిపల్ రాజు, డైరెక్టర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలని ధర్నా


నిరసన తెలుపుతున్న వికలాంగులు, వృద్ధులు

తుంగతుర్తి : ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు ఆసరా పింఛన్లు పెంచాలని వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు జటగం శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పోస్టాఫీస్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు బయ్య లింగయ్య, తళ్లడ శ్రీను, నకిరేకంటి వెంకన్న, జటంగి సోమయ్య, శ్రీ రాములు, ఎల్లయ్య, సాయమ్మ, మధార్ తదితరులు పాల్గొన్నారు.

10జీపీఏ సాధిస్తే చేయూత

ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రిటైర్డు ఉపాధ్యాయుడు వై.నర్సయ్య సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు కార్పొరేట్ కాలేజీలో సగం ఫీజుతో అడ్మిషన్ ఇప్పిస్తామని, ఇద్దరు విద్యార్థులకు రూ.50వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీదేవి, రిటైర్డు ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, హమీద్ ఖాన్, గోవర్ధన్ పాల్గొన్నారు.

జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

నాగారం : జీవాలకు వ్యాధులు సోకకుండా పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి అన్నారు. మామిడిపల్లి గ్రామంలో సోమవారం జీవాలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్ఎస్ఏ మురళి, సిబ్బంది మధుసూదన్, విజయ్, బిళ్ల సత్తిరెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : జీవాలకు ఉచితంగా అందించే నట్టల నివారణ మందును పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డివిజన్ ఏడీ డాక్టర్ వెంకన్న కోరారు. పర్సాయపల్లిలో నిర్వహిస్తున్న నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా 1200జీవాలకు నట్టల నివారణ మందు తాపించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్, వీఎల్ఓ పద్మ, ఓఎస్ యాదగిరి, పెంపకందారులు పాల్గొన్నారు.

మద్దిరాల : నట్టల నివారణ మందులను జీవాల పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కుక్కడం, కుంటపల్లి గ్రామాల్లో నిర్వహించిన జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండ్ల కొమరయ్య, పశువైద్యాధికారి అసిఫా, ఉపసర్పంచ్ పొన్నం వెంకన్న, బొడ్డు లక్ష్మయ్య, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని లింగాల ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ వేషధారణల్లో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సీహెచ్ రాములు, ఎస్ఎంసీ చైర్మన్ నర్సయ్య, ఉపాధ్యాయులు సుదర్శన్, గోవింద్, శ్రీనివాసరెడ్డి, జ్యోతిర్మయి పాల్గొన్నారు.

తుంగతుర్తి : గుడితండాలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోసుల వెంకన్న, ఎస్ఎంసీ చైర్మన్ గుగులోతు సంతోష్, అంగన్‌వాడీ టీచర్ గుగులోతు రజిత, కార్యదర్శి సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కలెక్టర్‌గా ప్రవళిక, ఎమ్మెల్యేగా వివేకవర్ధన్, డీఈఓగా గాయత్రి, హెచ్ఎంగా నందగోపాల్, ఉపాధ్యాయులుగా శ్రీవిద్య, సాక్షిత, విజయశ్రీ, సూర్యతేజ, అనిల్, గౌతమ్, రుషి, నందిని, పీఈటీలుగా అజయ్, వికాస్ వివిధ వేషధారణల్లో అలరించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చినవారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.బాలునాయక్, హెచ్ఎం.సోమయ్య, ఉపాధ్యాయులు దబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్‌గౌడ్, రేణుక, ధనమ్మ పాల్గొన్నారు.


అర్వపల్లి : కాసర్లపహాడ్‌లోని పాఠశాలలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


తుంగతుర్తి : గుడితండాలోని పాఠశాలలో..


పెన్‌పహాడ్ : లింగాల ప్రాథమిక పాఠశాలలో..


సంక్షిప్తంగా..

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం

నూతనకల్ : ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన వీరమల్ల వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ. 40వేల చెక్కును సోమవారం ఆమెకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, వీరమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభం

అర్వపల్లి : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాసర్లపహాడ్, బొల్లంపల్లి గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టే సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దబ్బేటి జ్యోతిరాణి, దానం సుజాతయాదగిరి, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, ఉపసర్పంచ్‌లు అంగోతు భీర్యా, కేసాని రామనర్సయ్య, కార్యదర్శి శ్రీనివాసరాజు, వేముల గణేష్, నరేందర్, కాటబత్తిని లక్ష్మీనర్సు, ఉయ్యాల రాము, తదితరులు పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

హామీలను విస్మరించిన ప్రభుత్వం

నడిగూడెం : ప్రజలకు ఇచ్చిన హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని బీజేపీ కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని శ్రీరంగాపురంలో నిర్వహించిన 'ప్రజాగోస–బీజేపీ భరోసా' కార్నర్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్, నాయకులు ఎస్‌కే.లతీఫ్, శ్రీనివాసరావు, పరబ్రహ్మచారి పాల్గొన్నారు.